


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్


పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 18 మే 2025 | 12 పేజీలు


# ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ వసూళ్లు...?



- పట్టణ,గ్రామాల్లో ఇళ్లు ఇప్పిస్తామంటూ వ్యక్తుల హంగామా
- ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వసూళ్లు
- లబ్ధిదారులు మోసపోవద్దంటూ అధికారుల వెల్లడి



సూర్య,రాయికల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆదిలోనే హంసపాదు అన్న చందంగా, కొందరి అక్రమార్కుల వల్ల ఆభాసుపాలు అవుతున్నది. సొంతింటి కళ నెరవేర్చుకునేందుకు కలలు కంటున్న లబ్ధిదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు అందిన కాడికి దండుకుంటున్నారు. పట్టణ,గ్రామాల్లో కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తామని, మరికొందరు ఇప్పిస్తామంటూ ప్రజల వద్దకు వెళ్లి హంగామా సృష్టిస్తున్నారు. పట్టణంలో, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్ల పర్వంకు తెరలే పినట్లు పట్టణ,గ్రామాలలో చర్చనీయాంశంగా మారింది. 2లో..

## భూభారతి చట్టం రైతుల చుట్టం

- 18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం చేశాం
- ధరణితో రైతులు అరిగోసపడ్డారు
- జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు
- త్వరలో ధర్మపురికి ఆర్డీఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల మంజూరు
- ఎండపల్లి బీర్పూర్ కు మండల కార్యాలయాల మంజూరు
- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





సూర్య జగిత్యాల ప్రతినిధి

భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామన్నారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి (మిగతా 2లో)

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

## కట్టుదిట్టమైన నివారణ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- పట్టణ/ గ్రామల్లో ఉన్న డ్రైయిన్ లు శుభ్రం చేయాలి
- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచాలి
- ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి
- ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే పాటించాలి



సూర్య రాజన్న సిరిసిల్ల.

రాబోయే వానాకాలంలో జిల్లాలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని, సన్నద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాబోయే వర్షాకాలం సీజన్ సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై (మిగతా 2లో)



# ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ వసూళ్లు...?

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంతో పాటు 32 గ్రామాలలో చాలామంది లబ్ధిదారులు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంకు దరఖాస్తు చేసుకున్నారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు జిల్లా స్థాయిలో గెజిటెడ్ హోదా అధికారులకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అప్ప జెప్పారు.కానీ రాయికల్ పట్టణం తో పాటు,గ్రామాలలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు ఎలాంటి హోదా లేని వ్యక్తులు,నాయకుల ముసుగులో మీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని ,మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినది అంటూ లబ్ధిదారులకు ఆశ చూపుతూ వారి వద్ద నుండి డబ్బులు సైతం వసూళ్లు చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది. కొందరు వ్యక్తులు పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతూ మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినది,ఇట్టి నిర్మాణానికి డబ్బులు రావాలంటే ఖర్చవుతుంది అంటూ,లేకపోతే మీకు మంజూరు అయిన ఇల్లు రద్దవుతాదంటూ భయ బ్రాంతులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో మీకు ఇందిరమ్మ ఇల్లు మా ద్వారానే వస్తుంది, కావలసిన వారు మాకు మీ సమాచార దరఖాస్తు మాకే ఇవ్వాలని,ఇళ్ల మంజూరుకు డబ్బులు ఖర్చు అవుతాయి అంటూ లబ్ధిదారులను అయోమయానికి గురి చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. పట్టణంలో ఇళ్ల మంజూరు పేరిట 50వేలు,గ్రామాల్లో 30నుండి 50 వేలు లబ్ధిదారుల నుండి కొందరి వ్యక్తులు వసూళ్లు చేపడున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రాయికల్ పట్టణంతో పాటు,గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై సంబంధిత మున్సిపల్,మండల అధికారులను వివరణ కోరగా

## ఇందిరమ్మ ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించవద్దు

**- మున్సిపల్ కమిషనర్ మనోహర్**

ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దని, ఇతర వ్యక్తులు చెప్పే మాటలను నమ్మవద్దని,లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గెజిటెడ్ హోదా అధికారుల ద్వారా ప్రభుత్వం చేపడుతున్నదని, ప్రజలు వేరే వ్యక్తులను నమ్మవద్దని నేరుగా పట్టణంలో మున్సిపల్ కమిషనర్, గ్రామాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో సంప్రదించాలని ఆయన తెలిపారు.ఇళ్ల కోసం అక్రమ వసూళ్లు చేపట్టినట్లు కానీ,లబ్ధిదారులను అయోమయంకు గురి చేస్తున్న వ్యక్తుల పైన గాని ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

## మోసపోయి.. గోస పడవద్దు.ప్రక్రియ ప్రారంభం కాలేదు

**- ఎంపిడిఓ చిరంజీవి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాలేదని, ప్రజలు ఇతర వ్యక్తులను నమ్మి మోసపోయి, గోస పడవద్దని మండల అభివృద్ధి అధికారి బి. చిరంజీవి తెలిపారు.ఉన్నత అధికారుల నుండి ఇంకా లబ్ధిదారుల వివరాలు మండలానికి రాలేవని,ఎవరైనా గ్రామాల్లో లబ్ధిదారుల లిస్టు వచ్చినదని,ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని నమ్మబలుకుతూ డబ్బులు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, ఎవరైనా అలా ప్రజలను తప్పుదోవ పట్టించి డబ్బులు వసూలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని తెలిపారు.

# హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలి

## - నిర్మలారెడ్డి

**సూర్య, హుజురాబాద్**


హిందూ ఏక్తాయాత్రను హిందువులంతా విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. హిందువులంతా ఏకమై కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు తరలి రావాలని అన్నారు. హిందువులంతా సంఘటితం అయి హిందువుల శక్తి చాటాలని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఈనెల 20వ తేదీన తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, రైతులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు తరలి రావాలని, దేశభక్తి చాటే గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టి. రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు, గంగిశెట్టి రాజు, అంకతి వాసు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, సారయ్య, శశిధర్, వెంకటేష్, భాస్కర్, ఓడ్నాల విజయ్, ఓడ్నాల చంద్రిక, వెంకటేష్, ఆవుల సదయ్య, తాళ్లపల్లి దేవేంద్ర, కెక్కర్ల రేణుక, వినయ్, రజిత, యాల లీల, అపర్ణ, కొండాల్ రెడ్డి, చెత్తర్ సింగ్, వెంకటేశ్వర్లు, రాజేష్ కన్నా, సందీప్, క్యాశ వెంకటేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టం రైతుల చుట్టం

**(మొదటి పేజి తరువాయి)**

ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తాసిల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆపిల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెలాఖరు వరకు ప్రతి నియోజకవర్గానికి 3500 రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 మండలాల్లో 28 గ్రామాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటిలో అత్యధికంగా సాదా బైనామాలకు సంబంధించిన భూ సమస్యలే వచ్చాయని



తెలిపారు. భూభారతి చట్టంలో ట్రిబ్యూనల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు భూ పంచాయతీలు రాకుండా చట్టంలో పలు అంశాలను పొందుపరిచామని పేర్కొన్నారు. ధర్మపురి లో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుగ్గారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, భూ సమస్యలకు సంబంధించి 844 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో అత్యధికంగా సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయనీ, భూ సమస్యలను అన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ రికార్డులు భూ రికార్డులు భద్రంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని సమస్యల పరిష్కారానికి చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పలువురు రైతులకు భూమి హక్కు పత్రాలను అందించారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి శేష వస్త్రం, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎస్పీ అశోక్ కుమార్ పాల్గన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు చేపట్టాలి

**(మొదటి పేజి తరువాయి)**

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టి రాకుండా చూసుకోవడం ఉత్తమమని కలెక్టర్ తెలిపారు.ప్రతి మంగళ,శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తుకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు వినియోగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో కీటక నాశనిలు, యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచేత అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడ అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత , దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొవడం తోపాటు అనుమానితులనుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, జిల్లా పంచాయతీ అధికారి శరీపుద్దీన్, ఎం.పీ.వో.లు, పంచాయతీ సెక్రటరీ లు సంబంధిత వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తొలగించి...డ్రైనేజీ క్లీన్ చేయించారు.

**సూర్య గంభీరావుపేట**



**సూర్య ఎఫెక్ట్**



గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి, మురుగు నీరు డ్రైనేజీ లో నుండి ముందుకు వెళ్లక కోతులు పందులు కుక్కలు, స్వైర విహారం చేస్తుండడంతో,పేరుకు పోయిన చెత్తతో కంపు కొడుతుందని కాలనీవాసులు ఆందోళన చెందడంతో " డ్రైనేజీ ఇలా.. మురుగు ముందుకెళ్ళేదెలా..? లోపించిన పారిశుద్ధ్యం దుర్వాసనలో శ్రీరాం నగర్ కాలనీ, పట్టింపు లేని గ్రామపంచాయతీ అధికారులు అనే "శీర్షికన" బుధవారం సూర్య దినపత్రిక ప్రచురించగా శనివారం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు డ్రైనేజీని క్లీన్ చేయించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 18 మే 2025



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే - ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
**- మద్యం సేవించి ప్రమాదాలకు కారణం అయితే కేసులు నమోదు**
**- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**
వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా తప్పదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 2161 మందికి జరిమానాలు విధించామన్నారు. మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపిన ఎస్పీ, మరో 43 మందికి జైలు శిక్షలు కూడా విధించడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు రవాణా శాఖ అధికారులకు



సిఫారసు చేయడం జరుగుతుందన్నారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులే బాధ్యత వహించాలని ఎస్పీ హెచ్చరించారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దని, తద్వారా జరిగే ప్రమాదాలతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీస్ శాఖ వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తోందని, పట్టుబడిన వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుందన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు మురుగునీరు...

**- ఆసుపత్రి వెళ్లడానికి రోగులకు తప్పని తిప్పలు - ఏండ్లు గడుస్తున్న పట్టించుకోని వైనం**
**- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

**సూర్య గంభీరావుపేట**
మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు మురుగునీరు తిష్ట వేసింది. డ్రైనేజీ కాలువలు సరిగా నిర్మించక పోవడంతో ఏండ్ల తరబడి మురుగునీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో ఆసుపత్రికి వెళ్లే ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఏళ్లు గడుస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు స్థానిక ప్రజలు



వాపోతున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతి రోజు వందల సంఖ్యలో వృద్ధులు మహిళలు చిన్నారులు వస్తూ పోతూ ఉంటారు. రోడ్డుపై మురుగు నీరు తిష్ట వేయడంతో మురుగు నీటిలో నుండి వెళ్తున్నారు. పేరుకుపోయిన మురుగునీటితో దోమలు ఈగలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మురుగునీటి సమస్యకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలలో
# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

**- ప్రిన్సిపాల్ రఘునాథ్**

**సూర్య బోయినపల్లి**
తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ, బోయినపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయబడింది. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ కోసం, లింక్‌పై క్లిక్ చేయండి http://183.82.97.97/mstg ఆన్‌లైన్ దరఖాస్తు సేవ 05 మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుంది మరియు సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుంది. సీట్ల కేటాయింపు SSC పబ్లిక్ పరీక్షలలో మెరిట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా

FOR INTERMEDIATE ADMISSIONS IN MODEL SCHOOL & JR COLLEGE
APPLY ONLINE
SCAN,FILL REQUIRED DATA AND SUBMIT

ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, EAPCET / NEET కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీడియా & ఎంటర్‌టైన్‌మెంట్ బ్యూటీ & వెల్‌నెస్‌లో వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని గంటలకు మించి వివిధ సహ-పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ రఘునాథ్ తెలిపారు.

## కేఎంసిపి ఆధ్వర్యంలో
# కెపిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నీ ప్రారంభం

**సూర్య కోనరావుపేట**
కోనరావుపేట మండలంలో నిజామాబాద్‌లో కేఎంసిపి ఆధ్వర్యంలో కెపిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభించారు. ఈ టోర్నీల ఐపీఎల్ తరహాలో కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల క్రీడా కారులు కలిసి 10 జట్లుగా ఏర్పడి ఆడడం జరుగుతుందని, అలాగే ప్రతి టీంలో అన్ని గ్రామాల క్రీడాకారులు ఉండేలా టీమ్ ని రూపొందించామని నిర్వాహకులు తీగల వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ టోర్నీ స్పాన్సర్‌గా బావు సాయి పేట మాజీ సర్పంచ్ కేండే గంగాధర్ వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా కేండే గంగాధర్ మాట్లాడుతూ క్రీడాకారులకు మండల కేంద్రంలో గ్రౌండ్



ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం కెపిఎల్ టోర్నీ కి స్పాన్సర్ షిప్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,ఎస్సై రాహుల్ రెడ్డి,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మాల్యాల దేవయ్య,మాజీ సర్పంచ్‌లు కదిరె శ్రీనివాస్, అనుపాటి బాపురెడ్డి, నాయకులు అరె మహేందర్,మెరుగు లక్ష్మణ్, బొజ్జ మల్లేశం, నిషాని రవీందర్, జగన్ నాయక్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మం డలం రామన్న పేటలో త్రాగు నీటి కొరత ఉందని గత వారం రోజుల క్రితం రామన్నపేట గ్రామస్తులు చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును ఆయన నివాసంలో కలుసుకొని తాగు నీటి సమస్య వివరించగా త్వరలోనే బోర్ వేయిస్తానని మాట ఇచ్చి వారం లోపే మాట ఇచ్చిన విధంగానే శనివారం రామన్నపేట గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వచ్చి బోర్ బావి వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్ బండిని ప్రారంభించారు.

## మండల నూతన తహసిల్దార్ డి. పుష్పలత

**సూర్య రుద్రంగి**
రుద్రంగి మండల తహసిల్దార్ డి.పుష్పలత శనివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన కె.శ్రీలత రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంకు బదిలీపై వెళ్లారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయం విధులు నిర్వహిస్తున్న డి.పుష్పలత బదిలీపై వచ్చి



రుద్రంగి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డి.పుష్పలత మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొ న్నారు. తహసిల్దార్ పుష్పలతకు మండల రెవెన్యూ సిబ్బంది శుభకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య బోయినపల్లి**
బోయినపల్లి మండల పవర్ లోన్స్ కార్మిక సంక్షేమ సంఘం సభ్యుడైన



వాసాల అశోక్ తండ్రి నరసింగ 56 సంవత్సరాలు అనారోగ్యంతో తేదీ 13/5/25 రోజున స్వర్గస్థులైనారు. అతని కుటుంబాన్ని సంఘం తరఫున పరామర్శించి అతని కుటుంబానికి సంఘం తరఫున 50 కేజీల బిపిటి బియ్యం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు దూస జనార్దన్, ఉపాధ్యక్షులు శ్రీపతి దేవయ్య, కోశాధికారి తడక రామాంజనేయులు, ప్రచార కార్యదర్శి సిరిపురం ఉపేందర్, కార్యవర్గ సభ్యులు శ్రీపతి జనార్దన్, దేవసాని శ్రీనివాస్, బిల్ల వెంకట్ నరసయ్య పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహించిన రెవెన్యూ అధికారులపై చర్యలు

**- తహసిల్దార్ బదిలీ, సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్**

**సూర్య రుద్రంగి**
విధుల్లో అలసత్వం వహించిన రుద్రంగి మండల రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝూ చర్యలు తీసుకోవడం జరిగిందని డిప్యూటీ తహసిల్దార్ మనోహర్ శనివారం తెలిపారు. రుద్రంగి తాసిల్దార్ కె.శ్రీలత రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంకు బదిలీ చేయడం జరిగిందని, సీనియర్ అసిస్టెంట్ సంతోష్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. గత శుక్రవారం రెవెన్యూ సదస్సులో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క పర్యటన నేపథ్యంలో విధుల్లో అలసత్వం వహించినందుకే రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవడం జరిగినట్లు సమాచారం.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 18 మే 2025



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

## - రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో భూభారతి సదస్సుకు వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి,పట్టు శాలువాలతో



సన్మానించి పెన్షనర్స్ సమస్యలను విన్నవించారు. పెండింగ్ డి.ఏ.లు, పెన్షనర్స్‌కు రిటైర్మెంట్ ప్రయోజనాలు,ఈ.హెచ్.ఎస్. అమలు, సీ.పి.ఎస్. రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు ఐ.ఏ.ఎస్. అధికారులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించిందన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్, గౌరవ సలహాదారు కే.కృష్ణా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కే.సత్యనారాయణ, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,మెట్‌పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వైద్య కళాశాల అతిథి గృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు.

## దొరికిన బంగారం అప్పగింత

**సూర్య - కథలాపూర్**



దొరికిన బంగారంను వి డి సి, పోలీసుల ఆధ్వర్యంలో శనివారం దుంపేటలో యజమానికి అప్పగించారు. నాలుగు రోజుల క్రితం దుంపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో కోరుట్ల వాస్తవ్యులు బంగారు గొలుసు పోగొట్టుకోగా చింతకుంట గ్రామానికి చెందిన లోక స్వప్నకు దొరికింది. పోలీసులకు సమాచారం అందించి పోగొట్టుకున్న బంగారు గొలుసును యజమానికి అందజేసి మానవత్వం చాటుకుంది. ఈ సందర్భంగా ఆమె నిజాయితీని మెచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, చింతకుంట సర్పంచు భైర మల్లేష్ యాదవ్, కోడూరి రాజన్న, ఉడుగుల ఓంకార్ తదితరులు ఉన్నారు.

## రెస్టారెంట్ బేకరీలలో మున్సిపల్ అధికారుల తనిఖీలు


**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు, టిఫిన్ సెంటర్లు లకి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్, నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీనం పరుచుకొని సుమారుగా 23,000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని అన్నారు.ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలిపారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి పాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో SWM-2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలె అశోక్‌లు, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, రాజు, జవాన్ రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానిక శిక్షణ శిబిరానికి వంద రోజులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు ఉన్నతి ప్రాజెక్టు ద్వారా కరీంనగర్ వారు ఫాస్ట్ ఫుడ్ శిక్షణ కార్యక్రమం 6 రోజుల పాటు నిర్వహించినారు. వోదెల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకొన్న వారికి సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మేడిపల్లి, రాయికల్, కథలాపూర్ మండలాల యొక్క ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వోదెల రామకృష్ణ, జయ భారతి, జేడీఎం-ఇజిఎం, సంపత్ డైరెక్టర్, మమత ఏపీఓ, శంకరయ్య ఎపిఎం, స్వప్న ట్రైనర్, భూమేష్, అపర్ణ, ఎంజిఎం కో ఆర్డినేటర్ రమేష్, జీఎంఆర్ పీ ఇజీఎంఓ. పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్‌గా ఎంపికైన ప్రధానోపాధ్యాయునికి డీఈఓ సన్మానం

**సూర్య,రాయికల్**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు బోధన పరమైన శిక్షణ అందించడం, కరదీపికల రూపకల్పన కోసం రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్‌గా రాయికల్ పట్టణంకు చెందిన ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికయ్యాడు కాగా అభయ్ రాజ్ ను డిఈఓ రాము ఘనంగా సన్మానించారు.రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సబ్జెక్టు వారీగా రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్‌లను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులో ప్రథమ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా వారు రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ అందించడం జరిగింది.అదే విధంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాల పరిశీలనకు గాను అభయ్ రాజ్‌ను నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు రాష్ట్ర స్థాయి పరిశీలకులుగా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా అభయ్ రాజ్‌ను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రాము అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు కొక్కు రాజేష్,చిప్ప సత్యనారాయణ,పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు,ప్రధాన కార్యదర్శి యాళ్ళ అమర్‌నాథ్ రెడ్డిలు అభయ్ రాజ్‌ను అభినందించారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలలో 25% నిరుపేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

**సూర్య - కథలాపూర్**



ప్రయివేట్, కార్పొరేట్ విద్యసంస్థలలో నిరుపేద బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని శనివారం డి.ఇ.వోకు బి.ఎస్.ఎఫ్.ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఇంఛార్జి నల్ల వర్ధన్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలలో ఆర్.టి.ఇ చట్టంను పకడ్బందీగా అమలు చేయాలని వినతి పత్రంలో కోరామని తెలిపారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ చట్టం ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ హాస్టల్స్ ప్రెసిడెంట్ మొలిగె శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.


## బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరానికిగాను బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ ఎంపిక చేయడం కోసం జిల్లాలోని ప్రైవేటు ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్, భోజన వసతి, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలకుగాను ప్రతి విద్యార్థికి రూ 42,000 చెల్లిస్తామన్నారు. నాన్ రెసిడెన్షియల్ పథకంలో విద్యార్థులకు ట్యూషన్,పుస్తకాలు,రెండు జతల దుస్తులకు రూ 28,000 చెల్లిస్తామని వివరించారు. దరఖాస్తు ఫారాల కొరకు జిల్లా సమీకృత కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో రూం నంబర్ 128లో సంప్రదించాలన్నారు. ఈ నెల 31 చివరి తేదీ అని, జిల్లాలోని ఆంగ్ల మాధ్యమ ప్రైవేటు పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు పంపిణీ

**సూర్య రాయికల్**



రాయికల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సందెల విక్రమ్ ఆధ్వ ర్యంలో మైతాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహం కోసం పుస్తె, మెట్టెలు, వంట సామాగ్రి అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్‌కి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎంపీడీఓకు వినతి పత్రం

**సూర్య కోరుట్ల రూరల్**

భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల పార్టీ మండల అధ్యక్షుడు పంచిరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణకి వినతి పత్రం అందించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ప్రక్రియలో మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు సమానంగా ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా చూడాలని



వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యూసుఫ్ నగర్ సర్పంచ్ గూగుల్లోత్ తుకారాం గౌడ్,అంబల్ల సుదర్శన్,దేవనపల్లి భూమానందం,శంకు నరేందర్ వెలేటి రాజు, గోపి, ప్రశాంత్, శ్రీపతి రెడ్డి,శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక గుర్తింపు

### -సీఎం చేతుల మీదుగా ఎంవోయు పత్రాన్ని అందుకున్న కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత

**సూర్య - పెద్దపల్లి రూరల్**

కళాశాల యొక్క 26 సంవత్సరాల అనుభవం బీటెక్ ఎంటెక్ ఎంబీఏ డిప్లమా లో ఉన్న ఎమర్జింగ్ కోర్సులు కళాశాల మౌలిక వసతులను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపెల్లి జిల్లాలో వీ హబ్ నైపుణ్య కేంద్రాన్నిఏర్పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం శనివారం హైదరాబాదులో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత కు ఎంఓయు పత్రాన్ని అందజేశారు. కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించే నైపుణ్య కేంద్రంలో రాబోవు విద్యా సంవత్సరంలో చేరే విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు సెమినార్లు, వర్క్ షాప్ లు, స్కిల్ డెవలప్మెంట్, ప్రోగ్రాములు, ప్రత్యేక వ్యక్తిత్వ వికాస తరగతులు నైపుణ్య వికాస తరగతులు క్యారియర్ డెవలప్మెంట్ తరగతులు నిర్వహిస్తారు. కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా



ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ కోర్సులు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న కోర్సులను ప్రవేశపెట్టడంలో ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిగా ఉంటుందని తెలిపారు గతంలో మైనింగ్ మెకానికల్ అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టి కొన్ని వేల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు . ప్రస్తుతం ఐటి సాఫ్ట్వేర్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి కోర్సులను మొట్టమొదటిగా ప్రవేశపెట్టి గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంత విద్యార్థులకు తమ ముంగిట్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల నైపుణ్యాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలకు ప్రత్యేక గుర్తింపు వీహబ్ కేంద్రాన్ని తమ కళాశాలలో ఏర్పరచినందుకు చాలా గర్వంగా ఉంది అని తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులు ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. నూతనంగా ఇంజనీరింగ్ లో చేరబోవు విద్యార్థులు కళాశాల యొక్క అనుభవం బీటెక్ ఎంటెక్ ఎంబీఏ కోర్సులు ప్రభుత్వం నిర్ణయించిన కళాశాల యొక్క ట్యూషన్ ఫీజు మౌలిక వసతులు చూసుకొని కోర్సులను కళాశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అతి కొద్ది కళాశాలలకు ఈ గుర్తింపు లభించినట్టు తెలిపారు.

# కటింగ్ లేదు... తరుగు లేదు

### - రాష్టానికే పెద్దపల్లి ఆదర్శం - మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

కొనుగోలు కేంద్రం లో కటింగ్ లేదు...తరుగు లేదు... తడిచిన ధాన్యం కూడా కొనుగోలు...పెద్దపల్లి ఎమ్మెల్యే పని తీరు కు నిదర్శనం.... రాష్ట్రం లోనే పెద్దపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి అన్నారు. మండలంలోని చీకురాయి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం కొనుగోలుకు ఆటంకంగా మారిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దీనికి బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక చొరవతో గింజ కటింగ్ లేకుండా రైతుల ధాన్యాన్ని కోనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు



చేస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇష్టం వచ్చినట్లు ధాన్యం కోతలు విధించారని అప్పుడు బీజేపీ నాయకులు ఏం చేశారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే నిరంతరం కోనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు, మిలర్లతో సమీక్షిస్తూ కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా చేస్తున్న కృషిని రైతులు ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పట్ల రైతులు చూపిస్తున్న ఆదరణను ఓర్వలేక కొందరు బీజేపీ చోటా నాయకులు ధాన్యం కొనడం లేదని ఎమ్మెల్యేపై మాట్లాడడం సరికాదన్నారు. చీకురాయి కేంద్రంలో ఇప్పటివరకు 80 మంది రైతుల నుండి 2 వేల క్వింటాళ్ల సన్నవడ్లు, 4500క్వింటాళ్ల దొడ్డు వడ్లు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యం పట్ల జరిగిన కొంత ఆలస్యాన్ని ప్రతిపక్షాలు రాద్దాంతం చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర సదయ్య, నర్ర కుమార్, ఓదెల శ్రీనివాస్, పెంచాల మల్లయ్య, పూరెల్ల శంకర్, నర్ర రవి, జక్కుల కొమురయ్య, పెంచాల లక్ష్మణ్, ఈర్ల సమ్మయ్య, నర్ర సదయ్య, నర్ర కొమురయ్య, జక్కుల రంగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో పటేల్ ఐ కేర్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తుల కు ఉచితంగా గుండె పరీక్షలు, మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు.నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న , శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తు లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, సహాయ చారిటీ చైర్మన్ మెడగొని వెంకటేష్ గౌడ్, కుడుదల రంజిత్ పటేల్ , మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, డాక్టర్ హర్షిత్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్,బొంగోని హరీష్, పాల్గొన్నారు.

## అధిక రక్తపోటు నియంత్రణ పై అవగాహన ర్యాలీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అధిక రక్తపోటు దినోత్సవం సందర్భం గా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో శనివారం పెద్ద పెల్లి పట్టణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ గుండె జబ్బులతో పాటు ఇతర ప్రధాన అనారోగ్యాలకు అధిక రక్తపోటు ప్రమాద కారకాల్లో ఒకటన్నారు. రక్తపోటును నివారించ డానికి క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యక రమైన జీవనశైలి పద్ధతులను అలవర్చుకోవాలని తెలిపారు.అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికీ ప్రభుత్వ ఆసుపత్రి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో, ఆరోగ్య ఉపకేంద్రాలలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరు గుతుందన్నారు. అధిక రక్త పోటును నియంత్రిం చేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించేం దుకు ర్యాలీని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మములో ప్రోగ్రాం అధికారి రాజమౌళి, రాగి నేడు పిహెచ్సి డాక్టర్ శ్రవణ్, రాఘవపూర్ పిహెచ్సి డాక్టర్ మమత, డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎం పి హెచ్ ఈ ఓ రాజేశం, ఆరోగ్య బోధకుడు మధుసూదన్ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం దూళి కట్టలో నిర్వహిస్తున్న ఐ కే పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ళలో జాప్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. వ్యవసాయ సీజన్ లో హమాలీ కార్మికులు రైతులకు పూర్తిగా సహకరించాలని కోరారు. మై చర్ వచ్చిన దాన్యాన్ని వెంటనే తూకం వేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టం కలిగించ కుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడానికి టార్పిన్ లను రైతులు దగ్గర ఉంచుకోవాలన్నారు. వరి ధాన్యం తేమ శాతన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేయాలన్నారు. సంబందించిన బుక్స్ వెరిఫికేషన్, రిసీట్స్,డేటా ఎంట్రీ, వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిషనల్ డి ఆర్ డి వో రవి కుమార్, ఎ పి ఎం సుధాకర్, సి సి మల్లేశం సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ ను పునరుద్ధరించిన సిబ్బంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామంలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ ను పునరుద్ధరించారు. శుక్రవారం రాత్రి ఒకేసారి భారీ వర్షంతో పాటు గాలి దుమారం రావడంతో కమాన్ పూర్ నుండి సిద్ధిప ల్లెకు వెళ్లే విద్యుత్ లైన్ పై చెట్ల కొమ్మలు విరిగిప డటంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఏఈ అశోక్ ఆదేశాల మేరకు లైన్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో లైన్మెన్ కలవేన ఓదెలు , గోస్కుల మొగిలి, నల్లవెల్లి జలపతి, పడాల కుమార్, మహంకాళి శ్రీనివాస్, సునీల్, సంతు లు ఆగమేఘాల మీద విద్యుత్ తీగల పై ఉన్న కొమ్మలను తొలగించారు. ఈ చెట్లతో గాలి దుమారం వచ్చిన సమయంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడేది. దీంతో విద్యుత్ తీగల వద్ద ఉన్న కొమ్మలను తీసేసి విద్యుత్ పునరుద్ధరించారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఊరేగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని శనివారం పిల్లి పల్లెలో ఊరేగించారు. ఇందులో భాగంగా ముందుగా బాజా భజంత్రీల మధ్య గ్రామంలో తిరుగుతూ పాలపోరక ని ఊరేగించారు. అనంతరం దేవాలయం వద్ద పచ్చని పందిరి వేశారు. మహిళలు పచ్చని పాల పొరక వెంట మంగళ హారతులతో ఊరేగించారు. కాగా రెండు రోజుల పాటు పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. పూర్తిస్థాయి లో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ముదిరాజ్ కుల బాంధవులు తెలిపారు.

## బాసర ఆలయ ప్రధాన అర్చకులుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### -టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి, డాక్టర్ సముద్రాల డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్మల్ జిల్లాలోని పవిత్ర బాసర ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పై జరిగిన దాడిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారధి తెలిపారు. దైవసేవలో నిమగ్నమైన బ్రాహ్మణ పూజారి సంజీవ్ పై దాడి చేయడం అమానుషమని, మరొకమారు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి సంబంధించిన పూర్వపరాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తెలుసుకొని అర్చకులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డాక్టర్ సముద్రాల విజయసారథి కోరారు.

# వరి ధాన్యం కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలి

**- వరి ధాన్యం కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలి - తూకం తరుగు పేరుతో దాన్యం కటింగ్**
**- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ఒకవైపు రోహిణి కార్తి దగ్గర పడుతున్న వేళ, మరోవైపు అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మీర్జంపేట్ మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోహిణి కార్తి సమయము దగ్గర పడుతుండడం, అదేవిధంగా రైతులు వర్షాకాలం పంట సాగు కోసం నార్లు పోసే సమయం




ఆసన్నమైనప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికీ వరి ధాన్యం కుప్పలు పేరుకుపోయాయన్నారు. రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి మిల్లుకు పంపించాక మరుసటి రోజు రైతులకు మిల్లర్లు ఫోన్ చేసి తరుగు పేరిట కటింగ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సహకరిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మేమే కొంటున్నట్లు చెప్పుకోవడం విడ్డూరం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగల తొక్కి, రైతుబంధు, రైతు భరోసా, పూర్తిస్థాయిలో బోనస్ ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కాంటాలు వేసి పంపించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు ముల్కోజ్ వెంకటేశ్వర్లు, మహేంద్ర చారి మండల ప్రధాన కార్యదర్శులు సల్పాల బాలకృష్ణ ,ఓర్పుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జంగా కిరణ్ రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి రఫీ తదితరులు ఉన్నారు.

# రైతులపై గొట్టిముక్కల మొసలి కన్నీరు

**- బోనస్ ఎందుకు అంటావా? - కేంద్రాల వద్ద కు వస్తే రైతులు ఉరికించి కొడతారు - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరె సంతోష్**

**సూర్య -పెద్దపల్లి రూరల్**

రైతులకు బోనస్ ఎందుకు అని అంటూనే బిజెపి నాయకులు గొట్టిముక్కల సురేశ్ రెడ్డి రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని , కొనుగోలు కేంద్రాల వద్ద కు వస్తే రైతులు ఉరికించి కొడతారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరె సంతోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని అప్పన్నపేట కొనుగోలు కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ధాన్యం కొనుగోలులో క్వింటాలుకు 10 కిలో లు తరుగు పేరిట కట్ చేస్తే అప్పుడు ఎటు పోయావని



ప్రశ్నించారు. అప్పుడు, ఇప్పుడు రైతుల పక్షాన పోరాటం చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క ఎమ్మెల్యే నిత్యం కొనుగోలు కేంద్రం పై సమీక్ష చేస్తూ కటింగ్ లేకుండా, తరుగు లేకుండా మద్దతు ధర కు కొనుగోలు చేసేలా మిల్లర్లతో మాట్లాడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాసి గుండు గీయించుకుంటానని, లేకుంటే ముక్కు నేలకు రాసి గుండు గీయించుకుంటావా అని సవాల్ విసిరారు. సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గన్నమనేని తిరుపతి రావు, యూత్ మండల అధ్యక్షుడు జడల రాజు, అనుమాల మహేష్, తమ్మనవేణ శ్రీనివాస్, రాపెల్లి సంతోష్, మెండె రవి, రాజయ్య, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కింద 200 మంది ఎంపిక

**-సెంటినరీకాలనీ ఎంవీటీసీ లో శిక్షణ**
**-ఈ నెల 19న ప్రారంభం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) విధులతో స్కిల్ డెవలప్మెంట్ పథకాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా ఆర్జీ-3, అడ్రియాల




ప్రాజెక్ట్ ఏరియా పరిధిలో ప్రభావిత, భూ నిర్వాసిత గ్రామ యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. వివిధ కోర్సుల శిక్షణకు 245 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని, ఇందులో 200 మంది మాత్రమే శిక్షణకు రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఫేస్-1 కింద మొదటి 30 మందికి డీటీపీ కంప్యూటర్, 30 మందికి సోలార్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. 32 మందికి మోటార్ డ్రైవింగ్, 120 మందికి డ్రోన్ ఆపరేటింగ్, ఏసీ రిపేర్, ఏసీ/ డిసి మోటార్ల మరమ్మత్తులు, టూవీలర్ మెకానిక్, గ్యాస్ వెల్డింగ్, ఆర్గాన్ వెల్డింగ్ లాంటి 38 కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. దీని కొరకు సెంటినరీ కాలనీలోని ఆర్జీ- 3,అడ్రియాల వీటీసీలో పైన మూడు గదులను కేటాయించారు. స్కిల్ డెవలప్మెంట్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఇస్తారు. ఈనెల 19వ తేదీన ఈ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సింగరేణి సీ &ఎండీ నునావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి. సత్యనారాయణ రావు ప్రారంభించనున్నారు.

### శిక్షణ సద్వినియోగం చేసుకోండి

**-నరేంద్ర సుధాకర్ రావు, ఆర్జీ-3 జీ.ఎం**

రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ ఇస్తున్న స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి. 38 కోర్సులలో 200 మందికి శిక్షణ ఇస్తున్నాం. సెంటినరీ కాలనీ వీటీసీలో ఈనెల 19వ తేదీన రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల.శ్రీధర్ బాబు, సి అండ్ ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి. సత్యనారాయణరావు లు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## అడ్రియాల టూ ఆర్జీ-3కి 76 మంది జనరల్ అసిస్టెంట్ లు బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న 76 మంది జనరల్ అసిస్టెంట్ లను ఆర్జీ-3కి డివిజన్ కు బదిలీ చేశారు. ఇందులో 34 మందిని ఓసీపీ-1 కు, 12 మందిని ఓసీపీ-1 సీ.హెచ్.పీ కి, ఓసీపీ-2కు 30 మంది ని బదిలీ చేశారు. వీరందరూ సెంటినరీ కాలనీ విటీసీ లో శిక్షణ చేస్తున్నారు. ఇప్పటికే మొదటి విడతలో 56 మంది జనరల్ అసిస్టెంట్ లను ఆర్జీ-3 కి బదిలీ చేసిన విషయం విదితమే. మరి 4గురు మెడికల్ పూర్తి చేసుకుని రాగానే ఆర్జీ-3 కి బదిలీ చేస్తారు. 14 మంది కి బదిలీ జరిగిన అడ్రియాల గనిలో సాల్వేజ్ పనులు జరుగుతున్న దృష్ట్యా త్వరలో వారిని కూడా ఆర్జీ-3 కి బదిలీ చేయనున్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి 10 వేల రూపాయలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ గ్రామ పంచాయ తీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనం గా నిర్మించిన ముదిరాజు ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయానికి



10,116 రూపాయలను గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ శనివారం అందజేశారు. తనవంతుగా పెద్దమ్మ తల్లికి సహాయం చేయడం జరిగిందని శంకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి శేఖర్, మబ్బు శంకర్, పిడుగు భీమలింగు, పిట్టల తిరుపతి, పిల్లి రాజు ,చెప్యాల సమ్మయ్య, చొప్పరి సది, పిడుగు స్వామి, చొప్పరి సంతు ,పిట్టల బాలకృష్ణ, చొప్పరి ఓదెలు, పిల్లి మల్లయ్య, పిట్టల సది, పిల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు 10వ తరగతి విద్యార్థులకు ఫ్లైట్ జర్నీ ప్రోత్సహకం


**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు పాగల రసిత 558 మార్కులు, శ్రీమంతుల లోహిత 557 మార్కులు సాధించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విమానం లో తీసుకెళ్తానని హెచ్ఎం మల్కా రాంకిషన్ రావు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఇద్దరు విద్యార్థులను వైజాగ్ కు విమానంలో తీసుకెళ్తున్నారు.

## దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు
# తీసుకోవాలంటూ ప్లకార్డులతో ప్రదర్శన

**సూర్య-గోదావరిఖని:**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ పాటించ చని రాష్ట్ర దేవాదాయ శాఖ అధికా రులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ శని



వారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ టి-జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ప్రోటోకాల్ పరిధిలోకి రాడా అని ప్రశ్నించారు. కేవలం దళిత ఎంపి అనే ఒకే ఒక్క కారణంతో ఆయనను అవమానించేలా దేవాదాయ శాఖ అధికారులు వ్యవహరించారని, కనీస సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా సరస్వతీ పుష్కరాల సందర్భంగా అధికారికంగా ముద్రించిన ఫ్లెక్సీలలో కూడా ఎంపీ పోటో లేకుండా చేశారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రోటోకాల్ పాటించి ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానం అందించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, మల్లేశ్ యాదవ్, తిప్పారపు మధు, నర్సింగ్ దొర, ముచ్చకుర్తి మహేష్, కృష్ణ, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, రౌతు శ్రీకాంత్, టంగుటూరి మహేందర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు పై అవగాహన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా లో ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని సెక్టార్-3 డిస్పెన్సరీ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ పవర్ పాయింట్ ప్రజెం



టేషన్ ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు రావడానికి గల కారణాలు అలాగే నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిజిఎం (పర్సనల్ అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్ సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి అందరికీ అందించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని, నిత్య వ్యాయామం చేయడం,ఉప్పు సేవనాన్ని తగ్గించడం, ధూమపానం,మద్యపానం మానేయడం, ఆహారంలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమంగా నిద్ర పోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం అలాగే ప్రతిరోజు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 30 నిమిషాలు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, ధూమపానం మరియు మద్యపానం మానడం వంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డా.చంద్రశేఖర్, డా. ఆదినారా యణ, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మహాసభను విజయవంతం చేయండి

**సూర్య- కోరుట్ల**



ధర్మ పరిరక్షణసమితి ఆధ్వర్యంలో కొండగట్టులో ఈనెల 22న సాయంత్రం 4గంటలకు శ్లోక ఫంక్షన్ హాల్ లో రమేష్ స్వామి ఆధ్వర్యంలో జరగబో యే హిందూ మహాసభను విజయవంతం చెయ్యడానికి ప్రతీ హిందూ బంధువు కదలి రావాలని వాసవి కళ్యాణ భవనము ,కోరుట్లలో పోస్టర్ ఆవిష్కరణ, సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు.ఇట్టి కార్యక్ర మంలో ముఖ్య వక్తలుగా సామాజిక సమరత ప్రాంత ప్రచారకులు ప్రసాద్ జీ , శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి , బైలూర్ యోగేశ్వర్ ప్రభు జీ , శ్రీ శ్రీ సద్గురు మహదేవ్ స్వామీజీ (గుడిమెట్టు స్వామి) , అమోఘ్ దేశపతి తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో మంచాల జగన్ జీ , వోడ్నాల రామారావు, గట్ల శివ కుమార్, చెట్పల్లి శంకర్, గట్ల ప్రకాష్, చింత సూర్య నారాయణ, అమర్ నాథ్, విఘ్నేష్, సంపత్, విజయ్ ,సురేష్, అనిల్, రంజిత్, శశి, సాగర్, ప్రదీప్, ప్రవీణ్, జగదీష్, రాజేశ్వర్ రావు, కొత్త గణేష్, లింగ ఉదయ్ హిందూ బంధువులు పాల్గొన్నారు.

# కబ్జాలకు గురవుతున్న పార్కులు

**- కబ్జాలు జరుగుతున్న పట్టించుకొని వైనం - గ్రామ పంచాయతీ భూముల FTL లిస్ట్ జాడ లేదు**

**- LRS పై కూడా అక్రమ వసూళ్లు పాల్పడటం సిగ్గుచేటు**

**- చర్యలు తీసుకునేవారకు ఊరుకునేది లేదు - మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని ఏర్పాటు చేసిన పార్కులు కబ్జాలు గురవుతున్నాయని మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ ఆరోపించారు.కరీంనగర్ జిల్లాలో మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నగర వ్యాప్తంగా 42 పార్కులు ఉంటే, ఇప్పుడు 35 పార్కులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజాప్రతినిధులు కొత్త కార్యక్రమాన్ని కనుగొన్నారని పార్కుల స్థలాలను క్లబ్ స్థలాలుగా మార్చేస్తున్నారని ఎద్దేవ చేశారు. మున్సిపల్ పరంగా కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగితే కారణాలు చెబుతూ ఒక్కో క్లబ్‌కు 3 కోట్ల వరకు వసూళ్లు పాల్పడటం సిగ్గుచేటనీ అన్నారు. క్రీడా



స్ఫూర్తి పెంపొందించేందుకు పార్కులను మున్సిపల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే తాళం వేయడం ఏంటని అయ్యవ జాగీరా అంటూ ధ్వజమెత్తారు. LRS పై గతంలో దోచుకున్న డబ్బు ప్రజలకు తిరిగివ్వాలని అవినీతికి పాల్పడ్డ కమిషన్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. LRSలో కూడా నగర ప్రజలపై భారీ శాతంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సర్ధార్ రవీందర్ సింగ్ అన్నారు. గ్రామపంచాయతీలో భూములు FTL (ఫుల్ ట్యాంక్ లెవెల్) లిస్ట్ ఎక్కడ ఉంది అంటూ ప్రశ్నించారు. లిస్ట్ తయారు చేయకపోవడంలో అధికారులు విఫలం అయ్యారని, గ్రామపంచాయతీలో అనేక భూములు కబ్జాల గురవుతున్న కూడా పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. శవాలపై కూడా రాజకీయాలు చేస్తున్నారని గతంలో నేను మేయర్‌గా, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నప్పుడు కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల (అంతిమ యాత్ర) పథకానికి శ్రీకారం చుట్టనని పేర్కొన్నారు. దాని మీద కూడా రాజకీయాలు చేస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే నగరంలోని అన్యాయాన్ని జిల్లా కలెక్టర్, కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తారు రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి

**సూర్య రామడుగు**

రామడుగు మండలం తిరుమలాపూర్ గ్రామంనుండి కారుపాకలపల్లి మీదుగా రామడుగు మండల కేంద్రం వరకు గతంలోనే మంజూరైన తారు రోడ్డు వెంటనే నిర్మించాలని తిరుమలాపూర్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కోల రమేష్, బొమ్మర వేణి, తిరుపతి, తడగొండ హనుమంతు, నరసింగం, మాజీ సర్పంచ్ బక్కశెట్టి నరసయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


## పోయినది

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా పేరు పొదల లక్ష్మి, భర్త పేరు: పొదిల కుమారస్వామి అను నేను పెద్దపల్లి పట్టణంలో అమర్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాను.తేదీ 10.04.2025 రోజున కిరాయి ఉంటున్న ఇంటి నుండి నా సొంత ఇంటికి సామాన్లు షిఫ్ట్ చేస్తున్న సందర్భంలో H0088125 నెంబర్ గల నా యొక్క పాస్ పోర్టు ఎక్కడనో పడిపోయింది. కావున పైన పేర్కొన్న నా యొక్క పాస్ పోర్టు ఎవరికైనా దొరికితే ఈ క్రింద పేర్కొన్న నా అడ్రస్ లో ఇవ్వగలరు

**శ్రీమతి పొదిల లక్ష్మి,**
**భర్త పేరు: పొదిల కుమారస్వామి,**
**అమర్ నగర్ పెద్దపల్లి.**
**సెల్ నెంబర్ 9849426266**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి

**- బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్**

**సూర్య రామడుగు**



రామడుగు బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కోశాధికారి వైద రామనుజం హాజరై మాట్లాడుతూ ఈ నెల 22న జరిగే హిందూ ఏక్తా యాత్రలో ప్రతి హిందూ బంధువులు అందరు పాల్గొని హిందూ ఐక్యతను సంఘటితం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, బద్ధం లాక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,మండల నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి, వంచ మనోజ్, బూత్ కమిటీ అధ్యక్షులు రాగం కనకయ్య, ఉత్తేమ్ కనుకరాజు, దైవల తిరుపతి గౌడ్, వీర్ల రామచంద్రరావు, మండల శేఖర్, మడికంటి శేఖర్, హరీష్, కోటగిరి ప్రశాంత్ చారి, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి

**- సిపిఐ నాయకుల వినతి పత్రం**

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలో వివిధ గ్రామాలలో ఉపాధి హామీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి శనివారం సిపిఐ నాయకులు వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఆరు వరాల డబ్బులు రాలేదు అని కూలీలకు ఆర్థిక ఇబ్బందులుకు గురి అవుతున్నారు వెంటనే డబ్బులు జమ చేయాలనీ అన్నారు. పని ప్రదేశంలో అన్ని రకాల వసతులు కల్పించాలని అన్నారు అలాగే వివిధ గ్రామాలలో నిర్మించినటు వంటి పశువుల పాకల డబ్బులు కూడా రాలేదు అని నిర్మించి చాలా రోజులు అవుతుంది అని అన్నారు. వెంటనే డబ్బులు జమ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం,సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, జిల్లా నాయకుడు కాంతలా అంజిరెడ్డి, యువజన నాయకులు మోలుగురి ఆంజనేయులు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి బొమ్మకంటి ఆంజనేయులు,బుట్ల భాస్కర్,కూన కిష్టయ్య పాల్గొన్నారు.

## సైదాపూర్ ఎస్ఐ భార్గవ్‌ను సస్పెండ్ చేయాలి

**సూర్య, హుజురాబాద్**



సైదాపూర్ మండలం గొల్ల గూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్‌ను చితకబాదిన సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్‌ను సస్పెండ్ చేయాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ అమాయక దళితుడిని విపరీతంగా కొట్టడం జరిగిందని అన్నారు. బైక్‌పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా అప్పుడే మహేందర్‌కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావారా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్‌కు గౌరవం ఇవ్వవా రా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావా రా అంటూ లాటితో విపరీతంగా వీపుపై కొట్టాడని అన్నారు. అంతేకాక అసభ్యంగా దూషించాడని అన్నారు. బాధితుడిని మళ్లీ బెదిరించి జైలుకు పంపుతానని, తనదే తప్పని మహేందర్‌తో ఒక లేఖ రాయించుకున్నాడని అన్నారు. పోలీసుల చేతిలో గాయపడ్డ మహేందర్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్పించి చికిత్స అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా బాధితుడి రెండు చెవుల కర్ణభేరీలు పగిలాయని, ఆపరేషన్ అవసరమని డాక్టర్లు చెప్పారని అన్నారు. వారి వద్ద డబ్బు లేకపోవడంతో ఇంటికి వచ్చారని అన్నారు. మహేందర్ గాయపరిచిన ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై పోలీస్ ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "చోరీ" కేసులో పోలీసులకు చిక్కిన దొంగ


**- ఇంటి అల్లుడే చోరీకి పాల్పడిన వైనం...**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో గురువారం అర్ధరాత్రి నల్ల శ్రీనివాస్ ఏగుర్ల బీరయ్య అనే ఇద్దరు వ్యక్తుల ఇంట్లో గురువారం అర్ధరాత్రిదొంగతనం జరిగింది. ఈ కేసులో పోలీసులు 24 గంటల్లోనే దొంగను పట్టుకొని చోరీ కేసును చేదించారు. కాగా ఈ కేసులో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి చోరీకి గురైన బాధితుడు నల్ల శ్రీనివాస్‌కు స్వయాన పెద్దల్లుడు. స్వయానా అత్తమామల ఇంటితోపాటు మరొక ఇంటిలో దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దొంగను పట్టుకొని శుక్రవారం అర్ధరాత్రి జడ్జి ముందు ప్రవేశపెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. దొంగను పట్టుకొని రిమాండ్‌కు పంపినప్పటికీ పోలీసులు బహిర్గతం చేయకపోవడం కోస మెరుపు. ఇంటి అల్లుడే దొంగతనానికి పాల్పడటం ఏంటని చర్చించుకోవడం గమనార్హం.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో మాచర్ల పద్మ,బాకారపు మాలతీ, చందా రేణుక, జయసుధ, జుబేదా బేగం,శామీన్ బేగం, తప్పట్ల నరేష్, వూకంటి ఆనంద్ రెడ్డి,గొడుగు మల్లయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్,షెహన్షా,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి, అనిల్, జూపాక సుదర్శన్,రాజకుమార్, మీరజ్,మాసూమ్ ఖాన్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభ యాత్ర

**సూర్య, వీణవంక**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో హనుమాన్ శోభ యాత్ర వైభవంగా జరిగింది. హనుమాన్ భక్తులు హన్మంతుడి, శ్రీరాముడి చిత్రపటాలను ట్రాక్టర్‌పై అమర్చి గ్రామ పుర వీధుల గుండా శోభ యాత్ర నిర్వహించగా గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారులతో పాటు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయులకు పంచామృత అభిషేకం

**సూర్య రామడుగు**



రామడుగు మండలంగుండి గ్రామంలో సుమారు 800 సంవత్సరాల క్రితం నాటి పురాతనమైన శ్రీ రుక్మిణి సత్యబామ సమేత కృష్ణుని దేవాలయంలో హనుమాన్ మాల ధారణ స్వాములు గ్రామస్తుల ఆధ్వర్యంలో బాలాంజనేయ భక్తాంజనేయులకు పంచామృతాభిషేకం చేసి చందనం ఎక్కించారు. ఈ కార్యక్రమంలో గుడి పూజారి వాసు నరేష్ తాజా మాజీ ఉప సర్పంచ్ మేడి శ్రీనివాస్ శ్రీరామోజు మాధవచారి, దూలం మహేష్, చిలువేరి రాజు, స్వామి, మడ్డి హరీష్, కిషోర్, మహదేవ్ స్వాములు పాల్గొన్నారు.

# ఐదు వేలు కడితేనే అంత్యక్రియలు

- నూట ఒక్క రూపాయలకు అంత్యక్రియల పథకానికి అధికారుల బ్రేక్
- పేద కూలి అంత్యక్రియలకు ఆర్థిక ఇబ్బందులు
- రెగ్యులర్ కమీషనర్ లేడంటూ అధికారుల సమాధానం.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల పట్టణంలో పేద నేత కార్మికులను దృష్టిలో ఉంచుకొని గత మున్సిపల్ పాలకవర్గం ప్రారంభించిన నూట ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకాన్ని అధికారులు ఆపివేశారు. రెగ్యులర్ కమిషనర్ లేడన్న సాకుతో కట్టెలకు 5500 రూపాయలు కడితేనే దహన సంస్కారాలు కానిస్తామని మున్సిపల్ సిబ్బంది వెల్లడించారు. వివరాల్లోకి వెళితే సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ లో అద్దెకుంటున్న భవన నిర్మాణ కార్మికుడు వెంగళ నవీన్(36) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతునికి భార్య సరితతో పాటు అక్షయ,ఐశ్వర్య, వైశాలి అని ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. నిరుపేద కుటుంబమైన నవీన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఒడగా, అద్దెకు ఉంటున్న వారు సైతం ఇల్లు ఖాళీ చేయాలనడంతో నెహ్రూ నగర్ భవాని గుడి వద్ద నిర్మించిన తాత్కాలిక వసతి గృహంలో కుటుంబంతో సహా ఉంటున్నాడు. కాగా శనివారం చికిత్స పొందుతూ నవీన్ మృతి చెందగా అంత్యక్రియలు చేయలేని దినస్థితిలో కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో నెహ్రూ నగర్ లోని చుట్టుపక్కల వారు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయగా స్మశాన వాటికలో నూట ఒక్క రూపాయలకే అంత్యక్రియల పథకాన్ని నిలిపివేసినట్లు మున్సిపల్ సిబ్బంది వెల్లడించారు.దహన సంస్కారాలకు ఉపయోగించే కట్టెలు అందుబాటులో లేవని,కట్టెలకు అవసరమైన 5500 చెల్లిస్తేనే దహన సంస్కారాలు నిర్వహించడం వీలవుతుందని



సమాధానం ఇచ్చారు. దీంతో దిక్కుతోచని స్థితి లో ఉన్న కుటుంబ సభ్యులను ఇరుగుపొరుగు వారు ఆదుకొని అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు.

**- ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**

నూట ఒక్క రూపాయలకే అంత్యక్రియల పథకాన్ని అధికారులు ఆపివేయడంతో అంత్యక్రియలు చేయలేని దీనస్థితిలో ఉన్న భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆదుకున్నారు. విషయం తన దృష్టికి రావడంతో వెంటనే 5000 ఆర్థిక సహాయం అందించి అంత్యక్రియలను పూర్తి చేసేందుకు సహకరించారు.

**- అంత్యక్రియల పథకానికి అధికారుల మంగళం అంటూ గతంలోనే సూర్య కథనం**

పేద నేత కార్మికులను దృష్టిలో ఉంచుకుని ఎంతో మంచి ఉద్దేశంతో ప్రారంభించిన నూట ఒక్క రూపాయికే అంత్యక్రియ పథకానికి అధికారులు మంగళం పాడుతున్నారంటూ గతంలోనే సూర్య దినపత్రిక కథనం ప్రచురించింది. అప్పుడు స్పందించిన మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య 101 రూపాయికే అంత్యక్రియల పథకాన్ని కొనసాగిస్తున్నామని



వెల్లడించారు. అయితే మున్సిపల్ లో నిధుల లేమితో ఈ పథకాన్ని కొనసాగించడం లేదంటూ తాజాగా అధికారులు చెప్పడం గమనార్హం.

**అంత్యక్రియల పథకానికి తాత్కాలిక బ్రేక్**

**- మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వాణి**

సిరిసిల్ల పట్టణంలో నూట ఒక్క రూపాయికి అంత్యక్రియల పథకాన్ని తాత్కాలికంగా కొనసాగించలేకపోతున్నట్లు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వాణి తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో ఈ పథకాన్ని నిర్వహించేందుకు ఏజెన్సీ కోసం టెండర్లు పిలవలేకపోయామని ఆమె వెల్లడించారు. గతంలో నిర్వహించిన ఏజెన్సీ తాము ఈ పథకం నిర్వహించలేమంటూ మానేశారని ఆమె తెలిపారు. గత 15 రోజులుగా దహన సంస్కారాలకు అవసరమైన కట్టెలు అందుబాటులో లేవని, మృతుల బంధువులు కట్టెలు సమకూర్చుకుంటే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నామని ఆమె వెల్లడించారు.

# శిశు మందిర్‌లో సీబీఎస్ఈ అమలు భేష్

**- నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు.శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి %జదీూజు% ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశు మందిరాలు సమాజ పరిరక్షణలో,



మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా ను," అని తెలిపారు.శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితో పాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.





# గోపాల్ పూర్ లో రూ. 75 లక్షలు నిధులు గోల్ మాల్

**- బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి**

**సూర్య,మంథని రూరల్**

మంథని మండలం గోపాల్ పూర్ గ్రామ పంచాయతీకి సంబంధించి 2019 నుండి 2023 వరకు సుమారు రూ. 75 లక్షల అవినీతి జరిగిందని అట్టి అవినీతిపైన గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని దానికి అధికారులు స్పందించి గత సంవత్సరాల కాలంలో పనిచేసిన నలుగురు కార్యదర్శులలో కేవలం ప్రవీణ్ కుమార్ కార్యదర్శి పైన చర్యలు తీసుకున్నారని మిగతా ముగ్గురు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు సదయ్య,భాగ్యలక్ష్మి,సతీష్,శ్రీనివాస్ లు అధికార దుర్వినియోగం పాల్పడిన వారిలో ఉన్నారని వీరందరి పైన పంచాయతీరాజ్ ఆక్ట్ 2018 అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అవినీతికి పాల్పడిన వారి నుండి నిధులు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో "సరస్వతి" విగ్రహం ధ్వంసం.

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పి ఉన్నతపాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.1988-89 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు వారి జ్ఞాపకార్థం రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని గతంలో ప్రతిష్టించారు. సరస్వతి పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు మననం చేసుకునేందుకు 30 ఏళ్లకు కలుసుకొని పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసుకుంటూ సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు .పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహాన్ని ఎవరో గుర్తుతెలియని దుండగులు విగ్రహ కుడిచేయి భాగాన్ని పూర్తిగాధ్వంసం చేశారు. సరస్వతి ఒడిలోనే చదువుకొని సరస్వతి తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేయడం చదువుకున్న వారి లక్షణం కాదని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# దాతల తోడ్పాటుతో సమ్మర్ క్యాంపు సక్సెస్

**సూర్య, హుజురాబాద్:**

పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి వారిలో నాయకత్వ లక్షణాలు, స్నేహభావాన్ని పెంచేందుకు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేసిన సమ్మర్ ఫ్రీ కోచింగ్ క్యాంపు దాతల తోడ్పాటుతో సక్సెస్ అవుతుంది. ఈనెల ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు హుజురాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు బాల, బాలికలకు హాకీ, బాస్కెట్ బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, ఫుట్ బాల్, కరాటే, క్యారం, చెస్, అథ్లెటిక్స్, డ్యాన్స్, నిష్ణాతులైన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, కరాటే డాన్స్ మాస్టర్లు శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ఉదయం పిల్లల, ఆటపాటలతో, కేరింతలతో మైదానమంతా సందడిగా మారింది. కాగా పిల్లలు ఆసక్తితో క్రీడలను నేర్చుకుంటుండగా వారికి ప్రోత్సాహం, ఉత్సాహం కలిగే విధంగా అల్పాహారం అందించడానికి పలువురు దాతలు, కమిషనర్ ప్రోత్సాహంతో ముందుకు వచ్చారు. ప్రతిరోజు పిల్లలకు అరటి పండ్లతో పాటు ఉడికిన కోడిగుడ్డు అందిస్తున్నారు. దీంతో పిల్లలు రెండు గంటలసేపు నేర్చుకున్న, ఆడుకున్న ఆటలు అలసటలు మరిచిపోతున్నారు. ప్రతిరోజు ఒక్కొక్కరు దాతలు ముందుకు వచ్చి పిల్లలను ప్రోత్సహించడానికి అల్పాహారాన్ని అందిస్తున్నారు. దాతల తోడ్పాటుతో సమ్మర్ క్యాంపు సక్సెస్ అయిందని చెప్పవచ్చు.



# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**- తెలంగాణ ప్రజా ఫ్రంట్ - రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా రెండవ మహాసభలు శనివారం పెద్దపెల్లి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసం, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీ, దళితులపై, మైనారిటీ వర్గాలపై దాడులు, రాజ్య హింసకు వ్యతిరేకంగా జిల్లా కమిటీ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు.కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వంతో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయాని అన్నారు. ఎన్నికల సమయంలో




కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో అన్యాక్రాంతమైన భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని మహాసభలో తీర్మానించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో గాండ్ల మల్లేశం సమన్వయకర్తగా వ్యవహరించారు. రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవరావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం, సభ్యులుగా రాజు, అంజన్న, సుధాకర్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలోరైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి, విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న, జైపాల్ సింగ్, పీక కిరణ్, పుల్ల సుచరిత, శ్రీపతి రాజగోపాల్ గూళ్ల రాజు, బత్తారి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు, గట్టన్న, జగన్, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలి

**- పార్సల్ సర్వీస్ రద్దు చేస్తే హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతాయి - పెద్దపల్లి రైల్వే హమాలీ కో-ఆపరేటివ్ సొసైటీ - ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి దిగుమతి రవాణా చేసే మోటార్ సైకిల్, స్వీట్లు, కూలర్ మెటీరియల్, చేపలు, రోయ్యలు, మొదల గునవి భద్రత లేదనే సాకుతో గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్ నిలిపివేయగా పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీస్ ను యధావిధిగా కొనసాగించి గూడ్స్ షెడ్ హమాలి కార్మికులను ఆదుకోవాలని రైల్వే అమాలి కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారిని కలిసి గూడ్స్ షెడ్ హమలి కార్మికుల పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు.పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గత 60 సంవత్సరాల క్రితం నుంచి రైళ్లలో పప్పులు, ఉప్పు, ఉల్లిగడ్డలు, చక్కెర మిర్చి, రొయ్యలు,మోటార సైకిల్స్, తడకలు డాలలు మొదలగును వాటిని రైళ్లలో ఎగుమతి దిగుమతి గూడ్స్ పార్సెల్ చేస్తూ తాత తండ్రుల నుంచి నేటి వరకు ఉపాధి పొందుతున్నారని కానీ గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గూడ్స్ పార్సిల్ రవాణా రద్దు చేసినట్లు ఆలస్యంగా



అధికారులు పేర్కొన్నారని గూడ్స్ పార్సిల్ సర్వీసును యధావిధిగా కొనసాగించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు అవసరాల దృష్ట్యా హైదరాబాద్ నాగపూ ర్ తిరుపతి తదితర ప్రాంతాలకు వస్తువులను పార్సిల్ చేయుటకు పెద్దపల్లి రైల్వే గూడ్స్ పార్సిల్ అనుకూలంగా ఉండేదని, కానీ ఇప్పుడు రామగు ండం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా ప్రజల అవసరాల నిమిత్తం గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలని నాయకులు, వ్యాపారులు, ప్రయాణికులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించారని పేర్కొన్నారు. రైల్వే గూడ్ పేడ్ హమలి కార్మికుల సౌకర్యార్థం రైల్వే వారు విశ్రాంతి భవనం నిర్మించారని కానీ సరైన నీటి సౌకర్యం కల్పించలేదని, త్రాగునీటి సౌకర్యం అసలే లేదని కార్మికుల సైకిల్లు, మోటార్ సైకిల్ లకు రక్షణ లేకపోగా ఎండలోనే ఉంటున్నాయని, హమాలి విశ్రాంతి గది వెనకాల డ్రైనేజీ నీళ్లతో దుర్గంధం వెదజల్లుతూ కార్మికులు భోజనం చేయడానికి చాలా ఇబ్బంది పడుతు న్నారని కావున హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన నీరు, త్రాగునీరు, వెహికల్ స్టాండ్, సౌకర్యాలు కల్పించాలని, దుర్గంధం పెద్ద చదువుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.హమాలీల విశ్రాంతి భవనం ముందు ఆహ్లాదకరంగా గ్రసరి నాటారని, కానీ సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, చీకటి అయిందంటే మందుబాబుల ఆగడాలు ఎక్కువ అవుతున్నా యని, రానున్న రోజులలో అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా మారే అవకాశాలు ఉన్నాయని, కావున విశ్రాంతి భవనం ముందు గ్రసరికి సరియైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి సంఘం డైరెక్టర్లు చిట్టవేణి మోహన్, చిట్టవేణి శ్రీశైలం, దాగేటి రవి, పాలేటి వెంకటేష్, దాగేటి శ్రీనివాస్, బ్యాచ్ పెద్దమనుషులు రాజేశం, సంపత్, రాజ్ మార్, రాజు, రాజేందర్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## ఫార్మర్ రిజిస్ట్రీని రైతులు ఉపయోగించుకోవాలి

**సూర్య ఎలిగేడు**

కేంద్ర ప్రభుత్వ సహకారం తో ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం లో భాగంగా భూమి ఉన్న ప్రతి రైతు, తమ భూమి వివరాలను నమోదు నమో దు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. వ్యవ సాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజషన్ చేయడానికి ప్రతి రైతుకు ఒక 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు దీని ద్వారా అమలు చేయబడుతా యన్నారు.దీని కొరకు రైతులు ఆధార్ నెంబర్, భూమి పాస్ బుక్ , ఆధార్ లింక్ చేయబ డిన మొబైల్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. మండలంలోని రైతులం దరూ ఈఅవకా శాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామ పరిధి లోని మేరపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో బోయిని ఎల్లయ్య రైతు చెందిన గేదె మృత్యువాత పడింది. రోజువారి లా మేత కోసం వెళ్లగా అక్కడే తెగి పడి ఉన్న విద్యుత్ వైరు కు తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుమారు 90 వేల విలువైన గేదె మృతి చెందడంతో కన్నీరు పెట్టుకున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గేదె మృతి చెందిందని, తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## అశ్వస్తకు గురై గొర్రెలు మృతి

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ని బొమ్మ రెడ్డి పల్లి గ్రామం లో విషాదం చోటు చేసుకుం ది. శుక్రవారం మేతకు వెళ్లి వచ్చిన గొర్రెలు రాత్రి నుండి నేటి వరకు పెద్ద మొత్తంలో మృతి చెందినాయి.. విషపూరిత ఆహారమే కారణమా? మరి ఏదైనా కారణమా? తెలియాల్సి ఉంది.. మరో 40 వరకు ప్రానాపాయ స్థితిలో ఉన్నట్టు తెలుస్తుంది, పశువైద్యాధికారి వెళ్లి ప్రథమ చికిత్స చేసిన ఆగని గొర్రెల మృతి సంఘటనతో గొర్ల కాపరులు ఆందోళన చెందుతూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## గ్రామపంచాయతీల్లో రిజిస్టర్ లు నిర్వహించాలి

**- డీ ఎల్ పి వో వేణు గోపాల్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



గ్రామపంచాయతీల్లో ప్రతి పని పై తప్పని సరిగా రిజిస్టర్ లు నిర్వహించాలని డీ ఎల్ పి వో వేణు గోపాల్ అన్నారు. శనివారం పెద్ద పల్లి మండలం లోని బోజన్న పేట గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో రికార్డు లు, రిజిస్టర్ లు తనిఖీ చేశారు. గ్రామంలో చేపట్టే ప్రతి పనిని రిజిస్టర్ లలో నమోదు చేయాలనీ డీ ఎల్ పి వో పేర్కొన్నారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ మల్లేశం ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాపతి శేఖర్, మెట్టు కిష్టయ్య, బొంకూరి పోచం, రేండ్ల కుమారస్వామి, మేడగొని సదానందం గౌడ్, ఇరుగురాళ్ల సదానందం, మల్లాల పరుశురాం, దండు కనకయ్య, ఒడితల రవీందర్, ఆసం ప్రభాకర్, నాగుల కృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందడానికి కృషి చేయాలి

**-జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందడానికి కృషి చేయా లని జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సూచించారు. రెండు వారాలుగా వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకొని పూర్తి చేసిన విద్యార్థులకు వృత్తి విద్యా సర్టిఫికెట్స్ అందచేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సోలార్ శిక్షణలో 24 మంది, డ్రోన్ శిక్షణలో 29 మంది వృతి శిక్షణ తీసుకొని పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరిగిందని, ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వాస్తవం రూపం దాల్చడానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషి ఎంతో ఉందని, ఇంత త్వరగా ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పూర్తి కావడానికి ఆయన ఎంతో చొరవ చూపరని ఆయన కొనియాడారు. ఈ స్కిల్ నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ శిక్షణ చాలా ఉపయోగకరంగా, భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఉంటుందని, మన కుటుంబానికి మనం పోషించు కోవడానికి స్వయం ఉపాధిగా ఈ శిక్షణ శిబిరంలో నేర్చుకున్న విద్యార్థులు బయట స్వయంగా వారే ఉపాధి పొందే అవకాశాలు చాలా మెరుగ్గా ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు శిక్షణ తీసుకోవడమే కాక ఇక్కడితో ఆగిపోకుండా స్వయం ఉపాధి పొందడానికి కృషి చేయాలని, అలా చేస్తేనే సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకవచ్చినవారు అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతమంది విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా భవిష్యత్తుకు బాట వేస్తారో వారు ఉన్నత స్థాయికి వెళ్లగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా కొన్ని కోర్సులు త్వరలోనే ప్రారంభమవుతాయని అందులో మొదటిగా డిటిపి కోర్సు ప్రారంభమ వుతుందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటు జిఎం ఎస్.కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, జివిటిసి మేనేజర్ రామన్ పాటక్, శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**-సమీక్ష సమావేశంలో చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు.శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల, ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటార్ పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనుల వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ లు డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి.ఎం సుభాని, జిఎంలు ఐత మనోహర్ (సిపిపి) , ఎన్.వి.రాజశేఖర్ రావు(మార్కెటింగ్) లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## - రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

**సూర్య కరీంనగర్**



ఉద్యోగుల సమస్యలపై త్వరితగతిన పరిష్కరించి తగువిధంగా ఉద్యోగులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు.శనివారం కరీంనగర్ లోని టీఎన్జీవోల సంఘ భవనంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగుల సమస్యలపై పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి పత్రికా సమావేశంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్నటువంటి పెండింగ్ బిల్లుల సమస్యలపై రిటైర్మెంట్ గ్రాడ్యుటీ & పెన్షనరీ బెనిఫిట్లపై, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుపై హెల్త్ కార్డులకు సంబంధించిన విషయాలపై 204 సంఘాలతో ఏర్పడిన జేఏసీ నాయకులతో ప్రభుత్వానికి పలుసార్లు నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ల తోటి త్రిమేన్ కమిటీ నివేదిక ఇవ్వాలని కోరడం జరిగిందని.. అట్టి త్రి మెన్ కమిటీకి జేఏసీ పక్షాన ఆర్థికపరమైనటువంటి సమస్యలను, ఆర్థికేతర పరమైనటువంటి సమస్యలను సవినయంగా వివరించడం జరిగిందని తెలిపారు.వాటికి సంబంధించి రాబోయే 15 రోజుల్లో కమిటీ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఉద్యోగులకు ఇస్తున్నటువంటి జీతభత్యాలను మీరు బోనస్సులుగా, ఇతర అడిషనల్ బెనిఫిట్ గా పరిగణించకూడదని ప్రతి పైసా ఉద్యోగులకు రావలసినటువంటి హక్కు అని అట్టిహక్కును కాలరాసే విధంగా ఏ ప్రజాప్రతినిధులు మాట్లాడడం సబబు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నటువంటి ఉద్యోగులను దోషులుగా ప్రజల ముందు నిలబెట్టకూడదని అలాంటి చర్య సమంజసం కాదని ఉద్యోగులను అక్కున చేర్చుకుని వారితో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలని అలాంటి ప్రభుత్వమే ఉద్యోగులపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఉద్యోగుల యొక్క అసహనానికి, అసంతృప్తికి బాధ్యులు కాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవి గౌడ్, కార్యదర్శి కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ పటేల్, నాయకులు లవ కుమార్, మల్క రాజేశ్వరరావు, అస్గరుద్దీన్, సబితా, నారాయణ, కయ్యం శ్రీనివాస్,బైరి శ్రీనివాస్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌కు ప్రభుత్వ నిర్వహణపై అవగాహన లేక మాట్లాడుతున్నారు

## - మాజీ మంత్రి కొప్పులపై ప్రభుత్వ విప్ వ్యాఖ్యలపై ఖండన

**సూర్య ధర్మారం**



ధర్మపురి ఎం.ఎల్.ఏ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం నాడు ధర్మపురిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై అనుచిత వాక్యాలు చేయడంపై శనివారం ధర్మారం మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రచూరి శ్రీధర్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ గెలుపు కొత్త కాదని, ధర్మపురి నియోజకవర్గ ప్రజల దీవెనలతో ఆరుసార్లు ఎంఎల్ఏగా గెలిచారని, మా కంటే నీకే ఎక్కువ తెలుసు అని,నువ్వు ప్రజలను తప్పుదోవ పట్టించి గెలిచావని, ఏడ్వాన్, తుడిసినవ్, సానుభూతితో గెలిచావని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి ఏడుగురు పిఏలు ఉన్నారు అని అంటివి, మాజీ మంత్రి ఒక్క శాఖకు మంత్రిగా వ్యవహరించలేదు, ఎస్సీ, మైనారిటీ, డిజేబుల్, సీనియర్ సిటిజన్, ఒక్కొక్క శాఖకు శాఖ పనులు చూడడానికి అధికారులు ఉంటారు అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ సామాజిక వర్గానికి సముచిత స్థానాన్ని కల్పిస్తూ కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటే ఈనాడు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ దళితుడినందున కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రోటోకాల్ పాటించకుండా అవమానించిన చరిత్ర మీ పార్టీ మీ ప్రభుత్వానికే దక్కుతున్నదని అన్నారు.ఇకనైనా మా కొప్పుల ఈశ్వర్ పై లక్ష్మణ్ కుమార్ విమర్శలు చేయడం మానుకొని హుందాగా వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, వైస్ చైర్మన్ సామంతులరాజమల్లయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల మాజీ అధ్యక్షులు పూసుకురి జితేందర్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మిట్ట తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, అనుబంధ శాఖ అధ్యక్షులు దేవి నలినీకాంత్ దేవి వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏగ్గేల స్వామి, కోమటిరెడ్డి మల్లారెడ్డి, అయితే వెంకటస్వామి, కాంపల్లి చంద్రశేఖర్, ఆవుల లత, నాడెం శ్రీనివాస్ రేడపాక శ్రీనివాస్, గంధం నారాయణ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణుగోపాల్, దిటి శ్రీనివాస్, గంధం తిరుపతి, సాయిరి కుమార్, రావుల మల్లేశం, పాలమాకుల తిరుపతిరెడ్డి, బొలిశెట్టి సుధాకర్, దేవి రాజారాం, నేరెళ్ల చిన్న లచ్చయ్య, పుట్ట తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

## - ముస్తాబైన దేవాలయం

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. 18న ఆదివారం రోజున 9.00 గంటల ఐదు నిమిషాలకు శ్రావణ నక్షత్ర యుక్త మిథున లగ్న మున పిల్లి పల్లెలో గల పెద్దమ్మ దేవాలయంలో వేద స్వస్తి శాంతి పాఠం ప్రతిష్ఠ సంకల్పం కలశ గౌరీ భూపతి పూజ స్వస్తి నిర్వహించడం జరుగుతుంది. అలాగే పుణ్య వాచకం పంచ గర్వ పాశన రక్షాబంధనం యాగశాల ప్రవేశం నవగ్రహ వాస్తు క్షేత్రపాల సర్వతో భద్ర మండల దేవత స్థాపనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మండల స్థాపనలు జల దివాసం హారతి పుష్పం నాలుగు గంటలకు మహాసనాపన స్థాపిత దేవతల ఆహ్వానములు గణపతి హోమం మూల మంత్ర పవనములు రుద్ర హోమం తదితర వాటిని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఆరు గంటలకు కుంకుమ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును. ఈనెల 19న జగదాంబ మూర్తి మంత్ర ప్రతిష్టాపన శాంతి హోమం మహా అన్న ప్రసన్న వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జూన్ 1న ఆదివారం రోజున పోచమ్మ బోనాలు గావు బలి. రెండో తేదీన ముదిరాజుల కుటుంబ సభ్యులకు మైలలు తీసుకొనుట ఊరు తిరిగే కార్యక్రమం అనంతరం రాత్రి పెద్దమ్మతల్లి ఒగ్గు కథ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మూడో తేదీన ఊరు పోచమ్మలకు శుద్ధి నిర్వహిస్తారు. నాలుగో తేదీన పెద్దమ్మ బోనాలు పూల బాంధవులు తీస్తారు. ఐదున గురువారం రోజు బలి కార్యక్రమం,పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా ఆలయంలో వివిధ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇందులో ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు పంటి విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిషాపనకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు.

# పల్లె నారాయణ కుటుంబానికి పరామర్శించిన సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి బృందం

**సూర్య కోరుట్ల రూరల్**



శనివారం రోజు కోరుట్ల మండలంలోని సర్వరాజ్ పల్లె గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు నేత పల్లె నారాయణ (పొట్టవత్తిని నారాయణ) మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వారి బృందం పరామర్శించారు. రైతు కూలి సంఘం ఏర్పాట్లుతో పాటు జగిత్యాల జైత్రయాత్ర నడిపిన సమయంలో కీలక పాత్ర పోషించి భూ పోరాటాలు ఉద్యమాలు దున్నేవాడికే భూమి కావాలని కూలీలకు వేతనాలు చెల్లించాలని వెట్టిచాకిరి విముక్తి కావాలని 1971 పూర్వం మావోయిస్టు నేతలతో కార్యక్రమాలు నడిపినని అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నారని వారి సేవలో ఈ ప్రాంతానికి మమేకమైనవి కొనియాడారు. భార్య కుమారుడు పేద స్థితిలో ఉన్నాకని ఆయన కాలేయం మనకు ఆపరేషన్ అయి ఏడు లక్షలు యేడు లక్షలు ఖర్చు చేసినట్టు అయినా పల్లె నారాయణ మరణించడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వం తరఫున సీఎం పంచు నుండి ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కల్లూరు సర్పంచ్ వనతడుపుల అంజయ్య, సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, ఇరుగురాల భూమేశ్వర్ ,సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శులు ఎండి ముక్రం,మునుగోరి హనుమంతు,ఎండి ఉస్మాన్, ఎన్నం రాధా, చెన్న వేని దశరథం,సాంబార్ మహేష్ చంద్రా న్యూస్ జర్నలిస్ట్ పాల్గొన్నారు.

## జిల్లాలో 3750 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాకు ఈ సంవత్సరం 3750 ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. శనివారం ఆయిల్ పామ్ సాగుపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఉద్యాన అధికారులతో, లోహియా కంపెనీ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి క్లస్టర్ ఏఈవో 50 ఎకరాలకు ఆయిల్ పామ్ మొక్కల డిడిలు రైతుల వద్దనుండి తీసి ఒక వారం రోజుల్లోగా లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ వరి సాగుకంటే తక్కువ నీటి అవసరం ఈ పంటకు ఉంటుందని, కోతుల బెడద లేకుండా అధిక ఆదాయాన్నిస్తుంది. కావున ఎక్కువమంది రైతులను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యామ్ ప్రసాద్, లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భరత్, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లోహియా క్షేత్ర సిబ్బంది, డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రైవేట్ ఆస్తులలో మున్సిపల్ నిధులతో నిర్మాణాలు చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల మున్సిపాలిటీలో సాధారణ నిధులతో ప్రైవేటు ఆస్తులలో నిర్మాణాలు చేపడుతున్నారని జగిత్యాల పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ కు శనివారం ఫిర్యాదు చేశారు.సాధారణ నిదులతో ప్రైవేట్ ఆస్తి కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో గ్రంథాలయంకు సంబంధించిన సిసి ఫ్లోరింగ్, షెడ్ కొరకు భూమి పూజ చేయడం జరిగిందని, మున్సిపల్ సాధారణ నిదులను అత్యవసరంగా ఉండే రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి, వాటర్ సప్లయి, సానిటేషన్ విభాగాలకు వాడాల్సిన నిదులను ప్రైవేట్ ఆస్తులలో వాడటం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఫిర్యాదులో వివరించారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వ స్థలంలో పర్మినెంటు స్ట్రక్చర్ నిర్మించినట్లయితే ప్రజలకు, విద్యార్థులకు ఎప్పటికి ఉండి పోతుందని సూచించారు. ఈ బ్యాంకు వారి వద్ద తాత్కాలికంగా కొద్ది రోజుల కొరకు గ్రంథాలయం కొరకు తీసుకొని దానిలో నిర్మాణాలు చేపట్టినట్లయితే ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు అవుతుంది అని పేర్కొన్నారు. ప్రజలు కట్టిన ట్యాక్సు ద్వారా వచ్చిన నిదులు కావున ప్రజ సౌకర్యార్థం పట్టణంలో ప్రభుత్వం కు సంబంధించిన ఆస్తులలో మాత్రమే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేశారు.

# దేశసమగ్ర రక్షణకోసం ప్రధాని మోదీ సంకల్పం

**-పహల్గాం సంఘటన దేశ ఆత్మపై దాడి - 23న పెద్దపల్లిలో తిరంగయాత్ర -బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సుందరకాశ్మీరంలోని పెహల్గాములో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి భారత ఆత్మపై జరిగిన దాడిగా దేశప్రధాని నరేంద్రమోదీ అభివర్ణించడం ఆయనకు దేశప్రజలపై ఉన్న శ్రద్ధను తెలియపరుస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాజీ ఎమ్మెల్యే తిరంగాయాత్ర జిల్లా కన్వీనరు కాశీపేట లింగయ్యతో కలిసి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడి అనంతరం 140కోట్ల మంది భారతీయులు ఒక్కటై సైనికుల వెంట నిలవడటం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజలప్రాణాలను తీయాలని చూస్తున్న శత్రుదేశం పాకిస్తానుకు మన సైనికులు తగిన గుణపాఠ చెప్పారని ప్రశంసించారు. మరోమారు దేశంవైపు కన్నెత్తి



చూస్తే ప్రపంచపటం నుండి పాకిస్తాన్ మాయమైపోవడం ఖాయమన్నారు. అవసరమైతే దేశరక్షణకోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికులమవుతాం అని ఆయన స్పష్టం చేశారు.

### 23న పెద్దపల్లిలో తిరంగాయాత్ర

దేశసమగ్ర రక్షణ భారతప్రధాని నరేంద్రమోదీ సంకల్పమని అందుకోసం అహర్నిషలు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గుజ్జుల పేర్కొన్నారు. పాకిస్తానుపై అఖండ విజయం సొంతం చేసుకున్న భారత సైనికుల వెంట ఉన్నమనే సంకేతాన్ని అందించేలా దేశవ్యాప్తంగా తిరంగాయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారీ తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీలకు అతీతంగా, అన్ని సంఘాలు తిరంగాయాత్రలో పాలుపంచుకోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరంగాయాత్ర కోకన్వీనరు వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్ష సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, కడారి అశోక్ రావు, శిలివేరు ఓదెలు, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, శివంగారి సతీష్, చాతరాజు రమేష్, తూడి రవీందర్, బొంకూరి చిరంజీవి, ఎండి ఫహీం, కంకణాల జ్యోతిబసు, మిట్టపల్లి వెంకటేషం, మేరుగు రవీందర్, బండ కరుణాకర్, భూషనవేని వేణు గౌడ్, కొమ్ము తిరుపతి, యెల్లంకి రాజేందర్, జనార్ధన్ రెడ్డి, శనిగరం రమేష్, గర్రెపల్లి నార్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే 'పుట్ట' గతులు ఉండవు

**-రొంపికుంట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మంత్రి -రాజకీయ బిక్ష పెట్టిన కుటుంబాన్ని విమర్శిస్తే సహించం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

దుద్దిళ్ళ కుటుంబాన్ని పుట్ట మధు విమర్శిస్తే పుట్టగతులు ఉండవని రొంపి కుంట కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామం కాంగ్రెస్ నాయకులు శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాదరావుతో ఓనమాలు నేర్చు కాంగ్రెస్ పార్టీతోనే జడ్పిటిసి ఎంపీపీ అయ్యావని పేర్కొన్నారు. గత 16 నెలల్లో రొంపికుంట గ్రామానికి 50 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరిపాలన కాలంలోనే అభివృద్ధి చెందుతూ వచ్చిందని, గత 16 నెలల కాలంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంపూర్ణ సహకారం తో రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయని రొంపికుంట గ్రామ కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్తిపాదనతోనే రొంపికుంట గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే రొంపికుంట గ్రామంలో ఇందిరమ్మ గృహాలు 200లకు పైగా మంజూరు అయ్యాయన్నారు. ఇందులో ఇప్పటికే



50 మంది ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించారని, ఇందులో కొంత మందికి మొదటి విడతగా రూ.లక్ష చొప్పున వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం కూడా జరిగిందన్నారు. రొంపి కుంట గ్రామ అభివృద్ధి కి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. దుద్దిల్ల కుటుంబంతోనే పుట్ట మధు రాజకీయంగా ఎదిగాడని నేడు వారి కుటుంబాన్ని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యే గా, జడ్పీ చైర్మన్ గా పదవులు నిర్వహించిన పదేళ్ల కాలంలో రొంపికుంట గ్రామ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. రొంపికుంటలో మరోమారు పుట్ట మధు మీటింగులు పెడితే.. పరిణామాలు వేరే విధంగా ఉంటాయని, ఇక పై దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శ్రీధర్ బాబుకు మా రొంపికుంట గ్రామం పై ఉన్న మమకారం తో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారు, పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టారు. ఊరు అభివృద్ధికి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధి పురోగతి సాధిస్తూ.. ముందుకు సాగుతుందని వెల్లడించారు. మచ్చ లేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు.. అని కొనియాడారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఇప్పుడు గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతు బరోసా.. అందిస్తున్నాం.. రైతులకు బోనస్ అందజేస్తున్నాం.. రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంతోషంగా ఉన్నారాన్నారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రొంపికుంట గ్రామ అభివృద్ధికి చేసిందేమిటో చెప్పగలరా.. మీ హయాంలో నయాపైసా అభివృద్ధి జరగలేదని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల నరేందర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కట్కం రవీందర్, కట్కం నారాయణ, కోల నర్సాగౌడ్, కమ్మగోని మల్లయ్య గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, గుమ్మడి సతీష్, బాద్రపు శంకర్, చొప్పరి గట్టయ్య, తాళ్ళ లక్ష్మీనారాయణ, గుమ్మడి వెంకన్న, వడ్లకొండ అభి, గుమ్మడి రాజ్ కుమార్, కోల సత్తయ్య గౌడ్, వడ్లకొండ నర్సయ్య గౌడ్, పడాల మల్లేష్, పులిపాక మొండి, గన్నెవరపు నర్సయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం చేయండి....ఆరోగ్యంగా ఉండండి

**-ముగ్గురు జీఎం లు నరేంద్ర,కొలిపాక,గుంజపడుగు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,విశిష్ట అతిథిగా విచ్చేసిన హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి అన్నారు. శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని జీఎం కార్యాలయం నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరు హాజరై ప్రారంభించారు. ముందుగా రక్తపోటు పై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కర పత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు అందజేశారు. అనంతరం సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ విభాగాధిపతి డాక్టర్ వర్ధినేని కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బి.పి, షుగర్ పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్ణీత కాల వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సలహా మేరకు ఆహార అలవాట్లు పాటిస్తూ, వారు సూచించిన విధంగా ఔషధాలు వాడాలని కోరారు. ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అలాగే ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం లాంటి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్ కుమార్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్వోటు జియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు పోకూరి.శ్రీనివాసులు, రామ్మోహన్, కాలేపు. చంద్రశేఖర్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, సుధాకర్, కనవేన ఐలయ్య, డాక్టర్ రామకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతం లో ఈరోజు జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలు కూడా సంపన్న వర్గాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రము లోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్ ఆడెపు మధు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డిరిజ్జు సైదుగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తు పనులు నాణ్యతగా చేయాలి...పాడైన వస్తువులు కొత్తవి కొనివ్వాలి

**- నాగేపల్లి సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది సింగరేణి సేకరించాలి**

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కుమార్‌యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి బ్లాస్టింగ్ విధ్వంసంతో నాగేపల్లి లో దెబ్బతిన్న ఇండ్లను పూర్తి స్థాయిలో సర్వే చేసి మరమ్మత్తు పనులను నాణ్యతగా చేపట్టాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారా యణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలులు డిమాండ్ చేశారు. శనివారం దెబ్బతిన్న ఇండ్లను, సింగరేణి మరమ్మత్తు చేపట్టిన ఇండ్లను పరిశీలించిన వారు అనంతరం విలేకరులతో మాట్లాడారు. బ్లాస్టింగ్ విధ్వంసం జరిగిన రోజున బాధితులకు న్యాయం జరుగాలని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా రోడ్డెక్కి దిగ్బంధం చేస్తే పోలీసు అధికారులు సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావును తీసుకువచ్చి హామీ ఇప్పించారని తెలిపారు. అందులో భాగంగా తప్పంతా తమదే అని క్షమించమని కోరడంతో పాటు దెబ్బతిన్న ఇండ్లన్నింటిరీ మరమ్మత్తు చేపడతామని, ఒక రేకు పగిలితే మొత్తం రేకులు కొత్తవి వేసి మరమ్మత్తు చేయడంతో పాటు దెబ్బ తిన్న వస్తువులను కొత్తవి కొనిస్తామని మాటిచ్చారన్నారు. కానీ ప్రస్తుతం మరమ్మత్తు పనులు నాసి రకంగా ఉంటున్నాయని,



దెబ్బతిన్న వాటి స్థానం లో మాత్రమే కొత్తవి వేస్తామని కొర్రీలు పెడుతున్నారని వారు ఆరోపించారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం కొత్తవి కాకుండా రిపేర్ చేయిస్తామంటున్నారని మాట తప్పితే కోర్టుకీ డుస్తామని హెచ్చరించారు. జీఎం హామీ ఇచ్చిన రోజున నాగేపల్లి గ్రామ ప్రజలు మంచితనంతో జీఎంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయాలని కోరలేదని, కానీ జీఎం మాత్రం మాట నిలబెట్టుకోకుండా బేరాలు అడు తున్నారని, ఇలాగే పూర్తి స్థాయిలో నాణ్య తగా మరమ్మత్తులు చెప్పడంతో పాటు వస్తువులు కొత్త వి కొనివ్వకపోతే సింగరేణిపై కోర్టులో ప్రైవేట్ కేసు వేసి క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కాలువ మళ్లింపు పనులను తక్షణం నిలిపివేయాలని, సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది కాబట్టి సింగరేణి సీ బ్లాక్‌ను సేకరించి సీ బ్లాక్ ప్రజలకు పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యతం తానాదే అని వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన ఏసీపీ రమేష్ ఈ పనులన్నీ పూర్తయ్యే వరకు తన బాధ్యతను గుర్తుంచుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు వేగోలపు శ్రీనివాస్, చిట్టెంపల్లి అనిల్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్, పోలు సంతోష్, చంటి, సంతు, మల్యాల సారయ్య, మల్యాల బాపు, కలవేన వెంకటేష్, మల్యాల శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

## -ఆపరేషన్ కగార్ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలి -సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**సూర్య-గోదావరిఖని:**

భారత కమ్యూనిస్ట్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహాసభలు జూన్ 15న జిల్లా కేంద్రంలో జరుగుతాయని, ఆ మహాసభలను జిల్లా ప్రజలు, కార్మికులు విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కోరారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా ఉందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దేశ స్వాతంత్ర్య పోరాటం లో, తెలంగాణ సాయుధపోరాటం లో ఎన్నో పోరాటాలు చేసిందని, కార్మిక, కర్షకుల లక్ష్యసాధనకు అనేక ఉద్యమాలు చేసిన గొప్ప పార్టీ సిపిఐ అని చెప్పుకొచ్చారు. వంద సంవత్సరాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని



జిల్లాల్లో, పట్టణాలలో, గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నామని, జూన్ 8న గోదావరిఖనిలో సిపిఐ నగర మహాసభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. దేశంలో మావోయిస్టుల ను లేకుండా, మట్టుబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 26 వేల మంది కేంద్ర బలగాలను దింపి, ఛత్తీస్ ఘడ్ కర్రెగుట్ట ల్లో కగార్ ఆపరేషన్ పేరు తో బూటకపు ఎన్కౌంటర్ లను చేస్తుందని, వెంటనే కగారు ఆపరేషన్ ను నిలిపివేసి బేషరతుగా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అమాయక గిరిజన ప్రజలను కేంద్ర బలగాలు వేధింపులకు గురి చేస్తూ వారి బతుకు దుర్భేద్యం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని సదానందం డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన మారణహోమం బిజెపి ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, నాయకులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, తొడుపునూరి రమేష్ కుమార్ , ఆసాల రమ, పడాల కనకరాజు, చెప్యాల మహేందర్ రావు, రేణికుంట్ల ప్రీతం, అబ్దుల్ కరీం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

## - ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అధికారులు తీసుకువచ్చిన కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఐఎన్ టియుసి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆ సంస్థ సీఅండ్ఎండి బలరాం ను కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సీఅండ్ఎండి ని ఐఎన్ టియుసి కేంద్ర కమిటీ నాయకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల సర్క్యులర్ పూర్తిగా కార్మికులకు వ్యతిరేకంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్చేజ్ డిపార్ట్మెంట్, కోల్ బ్రాంచ్, స్టోర్స్, రిక్రూట్మెంట్ సెల్, అకౌంట్స్ వంటి ముఖ్యమైన పోస్టుల్లో పనిచేసే ఉద్యోగులు కనీసం 4 సంవత్సరాల సేవ పూర్తి చేసినపుడే బదిలీకి అర్హులు అనే నిబంధన పట్ల అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ కీలక పోస్టుల్లో ఇప్పటికే పని చేసిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదన్న నిబంధన, పర్మనెంట్ ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవ అవసరమన్న నిబంధన సరికాదని అన్నారు. ఒక కార్మికుడు తన ఉద్యోగ ప్రస్థానంలో కేవలం రెండు సార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌కు అవకాశం ఇవ్వడం, మ్యూచువల్ ట్రాన్స్ఫర్‌కు 10 సంవత్సరాల లోపు సంబంధిత ఏరియాలో పని చేసిన అనుభవం ఉండకూడదన్న నిబంధన కఠినంగా ఉన్నాయని అన్నారు. సింగరేణి అధికారులు కొత్తగా తీసుకువచ్చిన ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, కుటుంబ జీవితం, ఉద్యోగ




భద్రతపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని జనక్ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలు సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని, కార్మికుల మనోభావాలను గౌరవించకుండా, గుర్తింపు సంఘాలతో సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ సర్క్యులర్‌ను ఐఎన్ టియుసి పూర్తిగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. సి సీఅండ్ఎండి ని కలిసిన వారిలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సీనియర్ ఉపాధ్యక్షులు డి.ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, శంకర్ రావు, ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి

## - సి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో అరుదైన దంపతులు కొమిరెడ్డి దంపతులు అని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఆ పుణ్య దంపతుల కాంస్య విగ్రహాలను కోరుట్ల నియోజకవర్గంలో తేదీ 8 9 2025 రోజున నిర్వహించే కొమిరెడ్డి జ్యోతక్క వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యతతో ఇట్టి పుణ్య దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు ఇట్టి విగ్రహాల ఏర్పాటుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి విగ్రహాల



ఏర్పాటుకు సంబంధించి సముచితమైన స్థలం చూడాలని విగ్రహాల తయారీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించే విధంగా అట్టి కమిటీ బాధ్యతలు తీసుకోవాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు కోరారు ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని నియోజకవర్గ ప్రజల కోరిక అని అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన మహనీయులు కావున వారి విగ్రహాల ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజల కోరిక మేరకే తన అభిప్రాయాన్ని వ్యక్తపరచానన్నారు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త కృషి కొమిరెడ్డి దంపతుల విగ్రహాలను చేయాలని కోరుకుంటున్నారన్నారు కావున కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కొమిరెడ్డి దంపతుల విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరుకుంటున్నానన్నారు

# బాధితుడికి ఎల్ఓసి అందజేత

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని రాజరాంపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మల్ల విజయ్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యం సమస్యతో బాధపడుతుండగా అతని పరిస్థితిని స్థానికులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు కలిసి వివరించగా తక్షణమే స్పందించిన విప్ నిమ్స్ ఆసుపత్రి నుండి లక్ష రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయగ శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, బాధిత కుటుంబానికి ఎల్ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ తిరుపతి, యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్ర

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో గ్రామంలోని పురాతన రామాలయం నుండి ఎలగందుల పురవీధుల్లో అంగరంగ వైభవంగా శ్రీ హనుమాన్ శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు గ్రామ భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులైనారు.



# ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలి

## - ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి

**సూర్య పెగడపల్లి**

గ్రామాల్లో ప్రజాభివృద్ధి గ్రామాభివృద్ధి కోసం రాబోయే ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి గాను యాక్షన్ ప్లాను తయారుచేసి నిర్ణీత సమయంలో ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా పలు అభివృద్ధి పనులు, నర్సరీ లలో మొక్కల పెంపకం, కోళ్లు, గొర్ల పెంపకం, సోక్ పిట్ అభివృద్ధి పనులు చేయాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఓ మంగళారపు మహేందర్, ఏపీఓ అనిల్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో మోదీ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శనివారం ప్రధాని మోదీ,బీహార్ రాష్ట్ర ముఖ్య మంత్రి నితీష్ కుమార్ ల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధ కృష్ణ మాట్లాడుతూ బీహార్ లోని అంబేద్కర్ హాస్టల్ లో దళిత విద్యార్థులను కలవకుండా ఆపి పోలీసు స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ దిష్టి బొమ్మలను దగ్ధం చేశామని తెలిపారు.దేశంలో రాహూల్ గాంధీ కి ప్రజలలో ఆధారణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మండి పడ్డారు. ఎన్ డి ఎ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు కాశవత్రి వంశీ, రెహాన్, ముద్రకొల అనిల్, మనోజ్, మధు తదితరులు ఉన్నారు.